నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
16 మార్చి
2024
8 పేజీలు

## అమరావతి
గుంటూరు, కృష్ణా

# రైతు వెన్ను విరిచిన వనామి



- ఆక్వా సాగుపై రైతుల్లో అనాసక్తి
- సిండికేట్ తో బేజారవుతున్న రైతన్నలు
- చేపల సాగుపై మొగ్గు చూపుతున్న రైతులు.
- ఆక్వా రంగంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

జిల్లాలో ఆక్వా సాగుపై రైతుల్లో అనాసక్తి నెలకొంది. ప్రభుత్వం ఆక్వా రైతులను ఆదుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. దీంతో ఆక్వా సాగును వదిలి చేపల సాగుపై ఎక్కువ మంది రైతులు మక్కువ చూపుతున్నారు. ఆక్వా సాగులో సిండికేట్ వ్యాపారం జోరుగా సాగడంతో రైతులు నష్టాల పాలవుతున్నారు. దీనికి తోడు కరెంటు బిల్లులు తడిసి మోపిడవు తున్నాయి. దీనికి తోడు 100 నుంచి 80 కౌంట్ ఉన్న కేజీ రొయ్యలకు రూ.10 నుంచి.రూ.30 తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. పెరుగుతున్న ఖర్చులు, తగ్గుతున్న ధరల వల్ల. ఆక్వా సాగు ప్రశ్నార్ధకంగా మారుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు......

మిగతా 2 లో..





# రూ. 1.48 కోట్ల నకిలీ ఆర్గానిక్ ఉత్పత్తులు స్వాధీనం

- పేరేచర్లలో విజిలెన్స్ దాడులు
- నికిత కిసాన్ సేవా కేంద్రంలో నకిలీ ఆర్గానిక్ మందులు గుర్తింపు



**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** విజిలెన్సు అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు నిఘా పెట్టి దాడులు నిర్వహించి మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామంలో శుక్రవారం పెద్ద ఎత్తున నకిలీ ఆర్గానిక్ ఉత్పత్తులను స్వాధీనం వీటి విలువ దాదాపు రూ.148 కోట్లు ఉంటుందని విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు అంచనా విజిలెన్స్ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారంతో ఈ దాడులు జరిగాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆదేశాల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కె.ఈశ్వర రావు ప్రత్యక్ష పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారులు స్థానిక రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో కలసి,

మిగతా 2లో



## ప్రజాగళం సభ... చరిత్ర సృష్టించే సభ

- జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్
- సభా ఏర్పాట్లను పరిశీలించిన తెదేపా, జనసేన, బిజెపి నేతలు
- వైకాపాను సాగనంపుదాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వేదికగా బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడిగా జనసేన, టీడీపీ, బీజేపీ సంయుక్తంగా నిర్వహించనున్న ప్రజాగళం సభ చరిత్ర సృష్టించే సభ అవుతుంది అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. దుర్మార్గ పాలనను ఇంటికి పంపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆశీర్వాదంతో పవన్ కళ్యాణ్,

మిగతా 2లో

## టిడిపి, జనసేన, బీజేపీ కూటమి తొలిసభను సమన్వయంతో విజయవంతం చేయాలి

**టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** నవ్యాంధ్ర భవిష్యత్‌కు దశ- దిశ చూపే విధంగా ఎన్డీఏ కూటమి సభ దద్ధరిల్లాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు

మిగతా 3లో

## గ్రూప్ -1 పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు




- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం
- లైజనింగ్, చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమావేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్ర స్థాయిలో అత్యున్నత సర్వీసుల ఉద్యోగాల నియమానికి సంబంధించి నిర్వహించే గ్రూప్ 1 పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులందరూ సమన్వయంతో పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, ఏపీపీఎస్సీ అధికారులతో కలసి గ్రూప్ 1 పరీక్షల నిర్వహణపై లైజనింగ్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్ 1 ఉద్యోగుల నియామకము కొరకు ఆదివారం (17-03-2024) న జరిగే

మిగతా 2లో

## పలు అభివృద్ధి శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పాల రమేష్ (రాము)

**పెడన, మేజర్ న్యూస్:** పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపనల్లో విస్తృతంగా నిర్వహించామని నియోజవర్గ వైసిపి శాసనసభ అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) అన్నారు. ఈ మేరకు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన మున్సిపల్ చైర్ పర్సన్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ పట్టణం హెడ్ పంప్ హౌస్ దగ్గర 30.00 లక్షల రూపాయల నిధులతో ఫిల్టర్ బెడ్లు శంకుస్థాపన, పట్టణంలో 20.00 లక్షల

మిగతా 2లో



### రాష్ట్రంలో సుభిక్షమైన పాలన కోసమే పొత్తులు
కాగిత కృష్ణ ప్రసాద్

3లో



### మంచినీటి బోర్లు వాటర్ పైప్ లైన్ ప్రారంభోత్సవం

3లో



### తనకో అవకాశం ఇవ్వండి గుడివాడను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా

4లో



# రైతు వెన్ను విరిచిన వనామి

**కృత్తివెన్ను, మేజర్ న్యూస్:** సిరులు కురిపించే పంటగా పేరు గడించిన వనామీ రొయ్య సాగు ప్రస్తుతం రొయ్య పేరు చెబితేనే బేజారవుతున్నరు రైతులు. ఎందుకింత మార్పు అని పరిశీలన చేస్తే ఆక్వా సాగుతో పాటు ఎగుమతుల్లో ఎప్పుడూ ముందుండే కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాలో ప్రస్తుతం ఆక్వా రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పెరుగుతున్న ఖర్చులు.. పతనమవుతున్న రొయ్యల ధరలు.. మరో వైపు వైరస్?ల దాడి, వెరసి ఆక్వా రైతుపై ముప్పేట దాడి చేస్తున్నాయి. ప్రస్తుత గడ్డు పరిస్థితిలో రొయ్యల సాగు కంటే చేపల పెంపకమే మేలనే నిర్ణయానికి రైతులు వస్తున్నారు. ఆక్వా సాగులో అధిక దిగుబడులు సాధిస్తూ.. ఎగుమతుల్లో మొదటి స్థానంలో ఉండే కృష్ణ,ఉభయ గోదావరి, జిల్లా రైతులు ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రొయ్యల దిగుబడులు వేసవిలో ఆశాజనంగా ఉంటాయని రైతులు భావిస్తుంటారు. అందుకు తగ్గట్టే ఈ సీజన్లో ఎక్కువ మంది రైతులు రొయ్యల సాగుకు ఉపక్రమిస్తుంటారు.అయితే ఈ ఏడాది సీజన్లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. జనవరి మాసం రాగానే ఆక్వా రైతుల్లో హడావిడి కనిపించేది. ప్రస్తుతం అయితే రైతు వనామి సాగు వైపు కన్నెత్తి చూడటం లేదు. ప్రధాన కారణం ఆక్వా సాగులో భారీ నష్టాలను చవి చూడడమే. లక్షలాది రూపాయలు వెచ్చించి సాగు చేస్తుంటే తిరిగి వేలాది రూపాయలు కూడా చేతికి రావడం లేదని లబో దిబో మంటున్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా రైతు నష్టాలను చవిచూడటానికి రొయ్య విత్తు అందించే హెచరీల దగ్గర నుంచి మేతలు, మెడిసిన్లతో పాటు అన్ని దాటుకుని వచ్చిన తర్వాత సిండికేట్ల మాయాజాలం వెరసి రైతు తీవ్ర నష్టాల బాట పడుతున్నాడు. దీనికి తోడు జోన్ల పేరుతో విద్యుత్ సబ్సిడీని ప్రభుత్వం తొలగించడం ఆక్వా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. విద్యుత్ బిల్లులు భారీగా పెరగడంతో నష్టాలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారం సిండికేట్ గా మారి 100 నుంచి 80 కౌంటు ఉన్న రొయ్యలకు కేజీ రూ.10 నుంచి రూ.30కి తగ్గించి విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఇది కూడా రైతులకు నష్టాలు తెస్తోంది... గతంలో ఎకరా రొయ్యల చెరువు సాగు చేస్తే 4 నుంచి 5 వేల రూపాయల విద్యుత్ బిల్లులు చెల్లించగా ఇప్పుడది 10 వేల నుంచి 13 వేల రూపాయలకు పెరిగింది. మరోవైపు మేత ధరలు సగటున కిలోకు 27 రూపాయలకు పైగా పెరిగాయి. రొయ్యల కొనుగోళ్ల విషయానికి వచ్చే సరికి వ్యాపారులు సిండికేట్?గా మారి 100 నుంచి 80 కౌంట్ రొయ్యలను కిలోకు రూ.10 నుంచి 30 వరకు తగ్గించినట్లు తెలుస్తోంది.

**ప్రోత్సాహం కరవు.. ఖాళీగా చెరువులు..** ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని లక్షల



మందికి ఉపాధిని చూపుతోన్న ఆక్వా రంగం ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. రోజు రోజుకు పెరుగుతున్న పెట్టుబడులకు తోడు.. అమాంతం పడిపోతున్న రొయ్యల ధరలు. దీని కారణంగా ఆక్వా రైతులు ఎన్నడూ లేనంతగా సంక్షోభాన్ని చవిచూస్తున్నారు. వైరస్?ల నుంచి కాస్తో కూస్తో ఉపశమనం పొందుతున్న తరుణంలో ధరలు పాతాళానికి పడిపోవడం రొయ్య రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. లక్షలకు లక్షలు పెట్టుబడులు పెట్టలేక పెట్టినా అవి తిరిగివచ్చే పరిస్థితి లేక రైతులు రొయ్యల సాగంటేనే వెనకడుగు వేస్తున్నారు.

**కరోనా రక్కసితో కుదేలైన రొయ్యల పరిశ్రమ**

కరోనా సమయంలో ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవిచూసారు. ఆ నష్టాల నుంచి ఇప్పటికి బయటపడలేక సాగును వదల లేక అష్ట కష్టాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు రుణాలను తీసుకువచ్చి ఆ వడ్డీని కూడా చెల్లించలేని స్థితిలో ఆక్వా రైతు కొట్టుమిట్టాడుతున్నాడు అంటే పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థమవుతుంది. ఆక్వా సాగులో ధరలు ఎప్పుడు ఎలా ఉంటాయో తెలియక రైతులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. గతంలో ఎకరాకు 80 వేల నుంచి లక్ష వరకు రొయ్య పిల్లలు వేస్తుండగా ప్రస్తుతం ఎకరాకు 40 నుంచి 50 వేల పిల్లలను మాత్రమే వదులుతున్నారు. ఏళ్ల తరబడి రొయ్యల చెరువులు సాగు చేస్తున్నా అనుభవం ఉన్న ప్రస్తుత ధరల వల్ల దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. కొంత మంది రైతులు సాగును పూర్తిగా వదులుకోలేక చేపలు సాగు చేస్తే నష్టాల నుంచి బయటపడవచ్చని భావిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రొయ్య రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు.. విద్యుత్ రాయితీ కల్పించడం, విపరీతంగా పెరిగిన మేతల ధరలను అదుపులోకి తీసుకురావాలని ఆక్వా రైతులు కోరుతున్నారు.

# రూ. 1.48 కోట్ల నకిలీ ఆర్గానిక్ ఉత్పత్తులు స్వాధీనం



మొదటిపేజీ తరువాయి

మేడికొండూరు మండలం, పేరేచెర్ల గ్రామం లోని నికిత కిసాన్ సేవా కేంద్రం" లో తనిఖీ చేశారు. , అక్కడ ఏ విధమైన ఇన్ వాయిస్,, బిల్లులు లేకుండా విక్రయిస్తున్న నకిలీ సేంద్రీయ ఉత్పత్తులను కనుగొన్నారు. తదుపరి గోడౌన్.ను చెక్ చేసి సంబంధిత లైసెన్సులు పరిశీలించారు., సదరు వ్యాపారి కి పురుగు మందులు, ఎరువులు అమ్ముకునేందుకు మాత్రమే అనుమతులు ఉన్నట్లు గుర్తించారు. . కానీ వ్యాపారి బిల్లులు, ఇన్వాయిసులు లేకుండా రసాయనిక మోడీ పదార్థాలను తెచ్చి సేంద్రీయ ఉత్పత్తుల ముసుగులో రసాయనాలు కలిపి నకిలీ మందులు తయారుచేయుచున్నారు. అనంతరం గోడౌన్లో పరిశీలించగా ఏ విధమైన లేబుల్స్, బిల్లులు లేకుండా 5 రకాల గుడి పదార్థాలు ఉన్నట్లు కనుగొన్నారు. . సదరు వ్యాపార స్థలములో మందులను తయారు చేసి విక్రయించేందుకు కావలసిన అట్టపెట్టెలు , ముడిపదార్ధములు, ఖాళీ సీసాలు, ప్యాకింగ్. చేయటానికి కావలసిన లేబుల్స్ మొదలగు మెటీరియల్స్ అక్కడ ఉన్నాయి. వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. బిల్లులు లేకుండా ఉన్న ముడి పదార్థాలు , రసాయనిక మందులైన మెగ్నీషియం సల్ఫేటు, వంటి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వీటన్నింటిని అక్రమ ఉత్పత్తులు గా గుర్తించినట్లు విజిలెన్స్ అధికారులు వెల్లడించారు. గోడౌన్ లో వున్న సేంద్రీయ పదార్థాలన్నీ "శివ ప్రసాద్" అను ఒకే వ్యక్తిపై మాత్రమే ఇన్వాయిస్ చేయబడ్డట్లు గుర్తించారు. దీంతో సదరు వ్యాపారి ఉద్దేశ పూర్వకంగా అక్రమ ధనార్జన కోసం సేంద్రీయ పదార్థముల ముసుగులో రసాయనాలు కలిపి రైతులను దగా చేస్తున్నాడని వ్యవసాయ శాఖ అధికారులు కనుగొన్నారు. . గోడౌన్ లో వున్న రూ.1,47,32,256/- విలువ కల సేంద్రీయ పదార్థములు, రూ.41,220/- ల విలువ కల అనుమతి లేని మూడు పదార్థాలు మొత్తం విలువ రూ.1,47,73,476/- గా లెక్కించి వాటిని స్వాధీన పరచుకొన్నారు. సదరు యజమానిపై మేడికొండూరు పోలీసు స్టేషను లో సెక్షన్ 420 క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానిక వ్యవసాయ శాఖ అధికారిని విజిలెన్స్ అధికారులు ఆదేశించారు.. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ కె.రమణకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ , ఎం.రామ చంద్రయ్య , స్థానిక వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు, స్థానిక వీఆర్వో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ -1 పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు

మొదటిపేజీ తరువాయి

పరీక్షలకు జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలలో 15,040 మంది అభ్యర్థులు హాజరవుతున్నారన్నారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పేపర్ 1 పరీక్ష, మధ్యహ్నం 02.00 గంటల నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు పేపర్ 2 పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాలను లైజనింగ్ అధికారులు, చీఫ్ సూపరింటెంట్లు మరోసారి పరిశీలించి అభ్యర్థులు ఇబ్బంది లేకుండా పరీక్షలు వ్రాసేలా అవసరమైన మౌలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ తో వైద్యశిబిరాల ఏర్పాటు వైద్య సిబ్బందిని ఆరోగ్యశాఖ అధికారులు నియమించాలన్నారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పరీక్ష కేంద్రాలకు తరలింపు, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను తనిఖీ చేసేందుకు అవసరమైన సిబ్బందిని పోలీస్ అధికారులు నియమించాలన్నారు. ఏపీపీఎస్సీ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం లైజనింగ్ ఆఫీసర్లు స్ట్రాంగ్ రూం ల నుంచి పరీక్షలకు సంబంధించి కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ను పరీక్ష కేంద్రాలకు సక్రమంగా తీసుకొని వెళ్ళి, చీఫ్ సూపరింటెండ్ లతో సమన్వయం చేసుకొని పరీక్షలు ముగిసిన తరవాత పూర్తి స్థాయిలో మెటీరియల్ ను స్ట్రాంగ్ రూం కు చేర్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకొని బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ అభ్యర్థులను పరీక్షా కేంద్రములకు పేపర్ 1 పరీక్షకు ఉదయం 9.00 గంటల నుంచి 9.30 వరకు గ్రేస్ పిరియడ్ 15 నిమిషాలు కలిపి 09. 45 వరకు, పేపర్ 2 పరీక్షకు మధ్యహ్నం 1.00 గంటల నుంచి 01.30 వరకు గ్రేస్ పిరియడ్ 15 నిమిషాలు కలిపి 01.45 వరకు మాత్రమే అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రాలలోకి అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక గాడ్జెట్ లు తీసుకువెళ్ళకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తరువాత మాత్రమే అనుమతించాలన్నారు. ఓఎంఆర్ షీట్ పై వైట్నర్ వినియోగించితే సంబంధిత అభ్యర్థి పేపరు డిస్ క్వాలిఫై చేయటం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ (మానిటరింగ్) ఎన్ ప్రమీల, సెక్షన్ ఆఫీసరు ఎస్ ప్రతాప్ కుమార్, జిల్లా అధికారులు, లైజనింగ్, చీఫ్ సూపరింటెండెంట్ లుగా నియమించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పాల రమేష్ (రాము)

మొదటిపేజీ తరువాయి

రూపాయలతో కైలాస పుర హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులు పట్టణంలో 20.00 లక్షల రూపాయలతో ఎంతో పవిత్రమైన ముస్లిం స్మశాన వాటిక [కబరస్థాన్] ప్రహరీగోడ శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించామ న్నారు. సమస్య ఏదైనా తన దృష్టికి వస్తే తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ బళ్ళ గంగయ్య ,పట్టణ వైసీపీ కన్వీనర్ బందారు మల్లికార్జున రావు ,వైసీపీ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బందారు ఆనంద ప్రసాద్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాగళం సభ... చరిత్ర సృష్టించే సభ

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరగబోతున్న సభ ఇది అన్నారు. ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా, ప్రతి తెలుగువాడు గర్వపడే విధంగా మోదీ నాయకత్వంలో కూటమి పాలన ఉంటుందన్నారు. రాష్ట్రానికి మేలు జరుగుతుందని తెలిపారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం బొప్పూడి సభా ప్రాంగణం వద్ద టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు , బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే తో నాయకులతో కలసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభా ప్రాంగణం, వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్న గ్యాలరీలు, అగ్ర నాయకత్వం కోసం ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ల పనులు పరిశీలించారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ.."జూన్ 5వ తేదీ 2022న పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ మూడు ఆప్షన్లు పెట్టారు. అందులో మొదటి ఆప్షన్ జనసేన, టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేయడం. అది రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా శ్రేయస్సుకి ఉపయోగపడుతుందన్న ఆయన కోరిక ఈ రోజు నిజమవుతోంది. 17వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ఈ సభకు విచ్చేయనున్నారు. మోదీ గారి నాయకత్వంతో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయి. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి, పరిశ్రమలు వస్తాయి, యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయన్న ఆకాంక్షతో ముందుకు వెళ్తున్నాం. ఈ సభకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రేపటి రోజున ఎన్నికల కోడ్ వస్తుంది. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను అధిగమించి ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలి. ఈ ప్రభుత్వాన్ని మార్చేందుకు సిద్ధమైన ప్రతి ఒక్కరు సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. గత ఐదేళ్లలో ఈ ప్రభుత్వం విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసింది. ఈ దుష్ట పాలనకు సంబంధించిన ప్రతి సమాచారం ప్రధాన మంత్రి వద్ద ఉంది. రాష్ట్రం గురించి ఆయనకు ఆవేదన ఉంది. ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి చేయాలన్న ఆకాంక్ష ఉంది. రేపటి సభలో ప్రతి అంశాన్ని మోదీ ప్రస్తావిస్తారు" అన్నారు.

**రేపటితో రాష్ట్రానికి పట్టిన శని వదిలిపోతుంది : అచ్చెన్నాయుడు**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, మాట్లాడుతూ.. "చిలకలూరుపేట వేదికగా జరగనున్న సభకు ప్రజాగళం అని నామకరణం చేశాము. పొత్తుల తర్వాత మూడు పార్టీలు కలసి ఏర్పాటు చేసుకున్న సభ ఇది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పెట్టుకున్న పొత్తు ఇది. ఈ పొత్తును ఐదు కోట్ల ఆంధ్రులు ఆశీర్వదించాలి. గత ఐదేళ్లుగా ఈ దుర్మార్గ ముఖ్యమంత్రి పాలనలో ప్రజలు ఇబ్బందిపడ్డారు. ప్రజాస్వామ్యయుతంగా వచ్చిన హక్కులు కోల్పోయారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల కోడ్ వస్తే రాష్ట్రానికి పట్టిన శని వదిలిపోతుంది. ఐదు కోట్ల మంది ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే అవకాశం వస్తుంది. ప్రజాస్వామ్యం పునరుజ్జీవం అవుతుంది. రాబోయే ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి" అన్నారు.

## వేతనాల పెంపు పై హర్షం వ్యక్తం చేసిన పారిశుద్ధ్య కార్మికులు



**పెడన, మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పారిశుద్ధ కార్మికుల కొరకు తీర్మానం చేసినటువంటి హెల్త్ ఇన్సూరెన్స్ కి సంబంధించి 6,000 రూ. పారిశుధ్య కార్మికుల జీతాలతో పాటు పెంచి,గతంలో ఉన్నటువంటి 15 వేల రూపాయల జీతాన్ని 21,000 వేలు చేస్తూ గవర్నమెంట్ జీవో పారిశుద్ధ కార్మికులు హర్షం చేస్తున్నామని అన్నారు. ఈ మేరకు పట్టణంలో గల పారిశుద్ధ కార్మికులు మున్సిపల్ చైర్పర్సన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల కోసం వైసిపి రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక విధాలుగా ఆదుకుంటున్నాడని అందువల్ల కార్మికులందరూ ప్రభుత్వానికి కట్టుబడి పని చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛందంగా ఉంచేందుకు మీ వంతు సహకారం కావాలని చైర్ పర్సన్ కోరడం జరిగింది.రాబోవు రోజుల్లో శానిటేషన్ వర్కర్స్ కి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వం నుంచి వచ్చె అన్ని పథకాలను వీరికి అందేలా చూస్తామని చైర్ పర్సన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్లు,పారిశుధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్:** ఎన్ ఆర్ యు యం నిధులు రూ.50 లక్షలతో చేపట్టనున్న ఉస్తేపల్లి - కాసరబాద మధ్య బి.టి రోడ్డు నిర్మాణ పనులకు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం,ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయి.జగనన్న పాలనలో అభివృద్ధి లేదనే దుష్ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ దానికి సంబంధించిన ఎల్లో మీడియా విష ప్రచారాలకు తెరలేపారు. నేడు ఏ గ్రామం వెళ్లి చూసినా.. జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి స్పష్టంగా కనబడుతుంది అన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన, బీజేపీ కూటమి తొలిసభను సమన్వయంతో విజయవంతం చేయాలి

మొదటిపేజి తరువాయి

అన్నారు. శుక్రవారం మండల పరిధి గొల్లపూడి టీడీపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో తెలుగుదేశం - జనసేన - బీజేపీ నేతలు అందరూ ఏకతాటిపైకి వచ్చారని, తమ కూటమి రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కూకటివేళ్లతో పెకలించి వేస్తుందన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం నిర్వహించే భారీ బహిరంగసభ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ దశ, దిశ నిర్దేశించబోతోందని, ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ హాజరుకాబోతున్న సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో, మైలవరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బహిరంగ సభకు క్లస్టర్ యూనిట్, పోలింగ్ బూత్ సాధికారసారథులు,ముఖ్య నేతలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పలువురు టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుభిక్షమైన పాలన కోసమే పొత్తులు- కాగిత కృష్ణ ప్రసాద్

**పెడన, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైసిపి పాలన అరాచక పాలన కావడంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సుభిక్షమైన పాలన అందించేందుకే బిజెపి, జనసేన, టిడిపి కూటమి అని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఉమ్మడి కూటమి నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం జనసేన బిజెపిల కూటమికి ప్రజలు మద్దతు అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ నెల 17వ తేదీన గుంటూరు జిల్లా చిలకలూరిపేట, బొప్పుడి గ్రామంలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్న భారీ బహిరంగ సభలో పెడన నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అంటూ ఒక్క ఛాన్స్ ఇస్తే నిరుద్యోగుల్లో ఆనందాన్ని చూపిస్తానంటూ మాయ మాటలు చెప్పిన జగన్ గ్రూపు 1 ఉద్యోగాలు అమ్మకానికి పెట్టి నిరుద్యోగులను నిలువున నట్టేట ముంచాడని ఈ మాయదారి మోసగాడికి నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పాలని కాగిత కోరారు. ఏపీపీఎస్ ద్వారా నిస్పక్షపాతంగా ఉద్యోగులు భర్తీ చేయవలసిన ప్రభుత్వం కోట్ల రూపాయలకు ఉద్యోగులను అమ్ముకోవడం ద్వారా నిరుద్యోగులకు శాపంగా మార్చిన బటన్ రెడ్డికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పుప్పాల రాము, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త



పంచకర్ల సురేష్ ,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు సాదర బోయిన ఏడుకొండలు, జడ్పిటిసి అర్జ నగేష్, శలపాటి వీరప్రసాద్, సీరం ప్రసాదు, కూనప రెడ్డి వీరబాబు, ఓడుగు తులసీరావ్ బిజెపి నాయకులు లక్ష్మి, కోక్కిలిగడ్డ ఏసుబాబు, , జనసేన నాయకులు వరుదు రాము,పాశం నాగమల్లేశ్వరరావు, వూస వెంకయ్య దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నూతన తరగతి గదులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుల్లో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి అంతర్జాతీయ స్థాయిలో మన విద్యార్థులు రాణించేలా రాష్ట్రంలో నూతన విద్యావిధానానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు.జగనన్న పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్లుకు మంచి ఫర్నీచర్ ఏర్పాటు చేశాం.. గ్రీన్ చాక్ బోర్డులు, విద్యుత్తు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, మంచినీటి సదుపాయం కల్పించాం. రన్నింగ్ వాటర్‌తో మంచి టాయిలెట్ సదుపాయం అందుబాటులోకి తెచ్చాం. ప్రతి స్కూలుకు రంగులు వేయించి కాంపౌండ్ వాల్, ఇతర మరమ్మతులు చేయించాం అవసరమైన చోట్ల అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టాం అన్నారు.జగనన్న ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యల వల్ల తల్లుల్లో, ప్రతి బిడ్డలోనూ విశ్వాసం పెరిగింది.. ఈ ప్రభుత్వం మన మంచి కోసం పనిచేస్తోందన్న భరోసా ప్రతి ఒక్కరిలో కనిపిస్తుంది..



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎమ్మెల్సీ అరుణ్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అందజేశారు.93 మంది లబ్ధిదారులకు రూ.42.16 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియోజకవర్గంలో 5 ఏళ్ళలో మొత్తంగా 531 మంది లబ్ధిదారులకు రూ.3.20 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి అందజేత.. నిరుపేదలపై వైద్య ఖర్చుల భారం పడకుండా జగనన్న ఆర్థిక భరోసా కల్పించారు.ఆరోగ్యశ్రీ పథకానికి పునర్ వైభవం తీసుకువచ్చి.. రెండు వేలకు పైగా జబ్బులను వర్తించేలా ఆరోగ్యశ్రీలో జగనన్న సమూల మార్పులు చేశారు.చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాల్లో సైతం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం పొందే వీలు కల్పిస్తున్నారు.అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 108, 104 వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూ ఒకేసారి 1500 అంబులెన్స్ లను ప్రారంభించి దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి సాధించిన ఘనతను సాధించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచినీటి బోర్లు వాటర్ పైప్ లైన్ ప్రారంభోత్సవం

**కంచికచర్ల మార్చి 15 మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపేట గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.7 లక్షలు పంచాయతీ నిధులు రూ.2 లక్షలు వెరసి మొత్తం రూ.9 లక్షల తో ప్రత్యేక వాటర్ పైప్ లైన్లు బోర్లను నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సురక్షితమైన తాగునీరు అందించాలన్నదే మా లక్ష్యం అన్నారు. నేడు ప్రారంభించిన పైప్ లైన్ లతో కొత్తపేట గ్రామానికి నిరంతరం తాగునీరు సరఫరా అవుతుందని తెలిపారు. గత తెలుగుదేశం హయాంలో ప్రజలు ఎదుర్కొన్న తాగునీటి సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో పని చేస్తున్నామని తెలిపారు .జగనన్న పాలనలో నియోజకవర్గంలో గతంలో కంటే మిన్నగా ప్రజలకు తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. మండలంలో రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ల నుండి గ్రామాలకు సరఫరా అవుతున్న తాగునీటిని ప్రతివారం ప్రత్యేక సిబ్బంది చే నాణ్యత పరీక్షలు జరిపి ప్రజలకు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. జలజీవన్ మిషన్ కింద గ్రామాల్లో ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు నీరు వృథా కాకుండా సంరక్షించి భావితరాలకు నీటి కొరత లేకుం డా చూడాల్సిన బాధ్యత ప్రతి



ఒక్కరిపై ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తనకో అవకాశం ఇవ్వండి గుడివాడను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా

- ప్రజలను కోరిన టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము
- మోటురులో బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము.

**గుడివాడ, మేజర్ న్యూస్:** టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా గుడివాడ నుంచి తానుపోటీ చేస్తున్నానని, తనకో అవకాశం ఇచ్చిగెలిపిస్తే గుడివాడను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని వెనిగండ్ల రాము ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోటురులో బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమన్ని శుక్రవారం మోటురులో చేపట్టారు. ముందుగా శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి రాము ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా రాముకు మంగళ హారతులు, పూల వర్షం కురిపిస్తూ వీధి వీధినా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. సైకిల్ తొక్కుతూ పార్టీ శ్రేణులను టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఉత్సాహపరిచారు. గ్రామంలోని భగీరథ మహర్షి, వంగవీటి మోహన రంగా, మాజీ ఎమ్మెల్సీ ఘంటా కృష్ణమూర్తి విగ్రహాలకు రాము నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గోవాడ శివ, కర్రే వెంకటగిరి, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు చీకటి శేషగిరిరావు, చీకటి పుణ్యశ్రీ, గంటా బాలాజీ,



కొప్పర్తి ఆదినారాయణ, గొర్రె సీతారామయ్య, గరికపాటి పెద్దబ్బులు, పులవర్తి నవీన గంటా నాగరాజు, దుంపల రోహిణి కుమార్, కటారి ప్రసాదు, యార్లగడ్డ తేజ, ముత్యాల రంగబాబు వంపుగల్ల చిన్న వెంకటేశ్వరరావు మైలమాల సోమేశ్వరరావు పులవర్తి అన్నామని మోటూరు గ్రామ అంబేద్కర్ యూత్, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన సైనికుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన పార్టీ ఆవిర్భావ సభ



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకటకృష్ణ( క్రిస్టియన్) ఆధ్వర్యంలో మోపిదేవి లోని జాతీయ రహదారి పక్కన సువిశాలమైన ప్రాంగణంలో నిర్వహించిన జనసేన పార్టీ 11 ఆవిర్భావ సభ అంబరాన్ని అంటుంది. ఆవిర్భావ సభకు ముందు పెద ప్రోలు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ నేత మాదివాడ వెంకటకృష్ణ ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సభ ప్రాంగణాన్ని చేరుకున్న మాదివాడ కు స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాను మాదివాడ వెంకటకృష్ణ ఆవిష్కరించారు. మోపిదేవి మండల జన సేన అధ్యక్షులు పూషడుపు రతన్ గోపాల్ జనసేన పార్టీ నాయకులను స్వాగతం పలికారు. అనంతరం జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో పలువురు జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇంత పెద్ద స్థాయిలో అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించుకోవడం ఇదే మొదటి సారి అని, అదే విధంగా జనసేన పార్టీలో ఉన్న ముఖ్య నాయకులంతా కూడా ఈ సభలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి, అవనిగడ్డ, కోడూరు, చల్లపల్లి, ఘంటసాల మండలాల జనసేన అధ్యక్షులు పూషడుపు రతన్ గోపాల్, గుడివాక శేషుబాబు, మర్రే గంగయ్య, చూడగం విమల్ కృష్ణ, కోన రాజశేఖర్, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, ఐటీ కన్వీనర్ సుధాని నందగోపాల్, పిట్టలంక, లింగారెడ్డి పాలెం సర్పంచులు కనకాల వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి శ్రీ దుర్గా, సాలెం పాలెం, మోదుమూడి, కొత్తపేట, ఎండకుదురు, ఎంపీటీసీ సభ్యులు లంకె భాస్కరరావు, కటికల వసంత్, బొప్పన భాను, సిద్దినేని కుమార్ రాజా, పార్టీ సీనియర్ నేతలు నెరుసు కృష్ణ ఆంజనేయులు, బాదర్ల లోలాక్షుడు, యర్రం శెట్టి దామోదర్ రావు, బండ్రెడ్డి మల్లికార్జునరావు, బోనం పాపారావు, అగ్నికుల క్షత్రియ నాయకులు శివ వర్మ, వార్డ్ మెంబర్లు మునిపల్లి శ్రీలక్ష్మి, శివ పార్వతి, బచ్చు కృష్ణకుమారి,అర్జా రాధిక, నాగవల్లి, తో పాటు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలు కోరుకుంటే రాజకీయాల్లోకి వస్తా: టిఎస్ఆర్

## మండల కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలు రాజకీయాల్లోకి రమ్మంటే తప్పనిసరిగా వస్తానని రాజకీయాలకు వచ్చానంటే కచ్చితంగా గెలుస్తానని టిఎస్ఆర్ గ్రూప్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డ తో పాటు కోడూరు, నాగాయలంక మండల కేంద్రాల్లో టిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్ర కేంద్రాలను శుక్రవారం రాష్ట్ర బీసీ సంఘ నాయకులు సొంఠి నాగరాజు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కోడూరు మండలంలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ ఏడాది అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కూడా ఈ చలివేంద్ర కేంద్రాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. రాజకీయాల్లో రావాలని అనేకమంది నా శ్రేయోభిలాషుల, అన్ని సామాజిక వర్గాల ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని, ప్రజలు రాజకీయాలకు రమ్మని కోరుకుంటే తప్పనిసరిగా వచ్చి రాజకీయాల్లో నిలబడతానని ఆయన వెల్లడించారు. ముందుగా కోడూరులో ఏర్పడిన కేంద్రం వద్ద పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. కోడూరు నుండి భారీ ర్యాలీగా మూడు మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. పలు మండలాల్లో బీసీ సంఘం నేతలు, మాల మహానాడు, నేతలు తరలివచ్చి తిరుపతి శ్రీనివాస ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో ఈ కార్యక్రమంలో బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సొంటి నాగరాజు,కడపకు చెందిన రమణ, బురుసు శివ, అవనిగడ్డ నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు లంకె యుగంధర్ రావు, మాల మహానాడు కృష్ణాజిల్లా అధ్యక్షులు దోవ గోవర్ధన్, బీసీ సంఘం కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొల్లా పని బాబు, సిపిఎం పార్టీ నాయకులు ఆవుల బసవయ్య, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు



పూతబోయిన సాయి, ప్రముఖ వ్యాపారవేత్త బూరగడ్డ హరినాథ్ బాబు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కోట కరుణ్ కుమార్, అద్దంకి పాండురంగారావు, కోడూరు మండల బీసీ సంఘం అధ్యక్షులు కొండవీటి సురేష్, యూత్ అధ్యక్షులు నారేపల్లి నరేంద్ర, అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి పోతర్లంక రమేష్, రామాను రామ్మోహన్రావు, టైలర్స్ సంఘం అధ్యక్షుడు భూపతి శీను, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాగితల సుదర్శన్, యానాది మహానాడు సంఘం జిల్లా అధ్యక్షులు జాన్ పాల్, పార్టీ నాయకులు సింగోత్తు నాగేంద్రం , ప్రముఖ వాక్యపదేశకులు కోట ఏసుదాస్, కోట ప్రసాద్, పాస్టర్ లాబాన్, మండలి కిరణ్ బాబు, విలియం కేరి, దుమ్ము మోహన్రావు

## దాతృత్వాన్ని చాటిన శ్రీ చందు పిచ్చయ్య



**పొన్నూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెల్లలూరు జిల్లా పరిషత్ పాఠశాల నందు 2020 -21 వ సంవత్సరంలో ఐఐటీ లో సీటు సాధించిన రామిశెట్టి అజయ్ కుమార్, తోట నాగేంద్ర సేన లకు మంచాల గ్రామానికి చెందిన రిటైర్డ్ మండల విద్యాశాకాధికారి చందు పిచ్చయ్య గారు ఒక్కొక్క విద్యార్థికి రూ.5000 చొప్పున మొత్తం 10,000 రూపాయలు నగదు బహుమతిని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భముగాప్రధానోపాధ్యాయులుకే.రమేష్ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు చందు పిచ్చయ్య ను ఘనంగా సన్మానించడం జరిగింది.

## వైకాపా నుంచి జనసేన పార్టీలో చేరికలు



**పొన్నూరు మేజర్ న్యూస్:** చేబ్రోలు మండలం గొడవర్రు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు శుక్రవారం చేబ్రోలు జనసేన పార్టీ మండల కార్యాలయంలో గొడవర్రు గ్రామ అధ్యక్షుడు తోటకూర అంకమ్మరావు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చందు శ్రీరాములు సమక్షంలో జనసేన పార్టీలోచేరారు.వి.సుబ్బారావు,సి.కోటేశ్వరరావు,వి.నాగేశ్వర రావు,వి.శ్రీను,బి.సురేష్ బాబు,వి.వెంకటరావు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో వైకాపా ప్రభుత్వంలో తీవ్ర అసంతృప్తి చెందామని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి మేకల రామయ్య యాదవ్, నారిశెట్టి కృష్ణా,గట్టుపల్లి సుజిత్,గట్టుపల్లి వెంకటేశ్వరరావు,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వస్త్రాల పంపిణీ



**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్:** మండలంలోని మాగల్లు కేకే వృద్ధాశ్రమంలో రుద్రవరం గ్రామానికి చెందిన కే ఉమామహేశ్వరరావు, లలిత దంపతుల కుమారుడు ధ్రువ రెండవ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి చీరలు పంచలు పంచిపెట్టారు.అనంతరం అన్న వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు నాగేశ్వరరావు, గృహలక్ష్మి,ఆశ్రమ నిర్వాహకులు, మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులతో ఆర్డిఓ రవీంద్ర సమీక్ష



**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్:** రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ రవీందర్రావు అధ్యక్షతన నందిగామ ఎంపీడీవో కార్యాలయం నందు 83 నందిగామ (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో గల ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, వీడియో సర్వ లైన్స్ టీం, స్టాటిటిక్ సర్వ లైన్స్ టీం, వీడియో వీయింగ్ టీం , ఎన్సిసి టీమ్స్, సెక్టర్ ఆఫీసర్లు, కు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం నందు రాబోవు ఎలక్షన్స్ నందు వారు చేయు విధి విధానాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్స్ వారికీ ట్రైనింగ్ ఇచ్చారు.ఈ కార్యకమము కి నియోజకవర్గ తహసీల్దార్లు,నందిగామ మునిసిపల్ కమీషనర్, సీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ హయాంలో రైతులకు స్వర్ణయుగం - ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గతంలో రైతులు దాహం వేస్తే ఆకాశం వైపు - ఆకలేస్తే భూమి వైపు చూసేవారనీ... వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ రోజులు పోయాయనీ... ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్న మంచి భావనతో వ్యవసాయం దండగ కాదు పండగని నిరూపించిన వైయస్సార్ హయాం రైతులకు స్వర్ణయుగమని ఆయన స్పష్టం చేశారు. దానికి కొనసాగింపుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రస్తుతం విత్తు నుంచి పండించిన పంట మార్కెటింగ్ వరకు వ్యవసాయానికి సంపూర్ణ సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. బ్రాడీపేట లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని డీసీసీబీ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), బ్యాంకు పాలకవర్గంతో కలిసి శుక్రవారం ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బ్యాంకులో అదనంగా నిర్మించతలపెట్టిన మరో రెండు ఫ్లోర్ల నిర్మాణ పనుల శంకుస్థాపనకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలో జరిగిన సభలో లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండాలో తన పనితీరు ద్వారా ఆచరణలో అందరి కీ ఆదర్శవంతంగా చూపి మార్గదర్శకుడిగా మారిన మహనీయుడు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడా రు. వ్యవసాయం పట్ల మక్కువతో కేవలం అన్నదాతలను ఆర్థిక సం క్షోభం నుంచి గట్టెక్కించేందుకు సహకార రంగాన్ని రాజన్న బలో పేతం చేసినట్లు చెప్పారు. అలాంటి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం డీసీసీబీలో ఏర్పాటు చేయడం సముచితమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక్కడే మరో పక్క మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహం కూడా ఉండడం ఎంతైనా సమంజసమన్నారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రం లో వారిద్దరూ భౌతికంగా మరణించినా ప్రజల హృదయాలలో జీవించే ఉన్న మహనీయులని ఆయన అభివర్ణించారు. ఏ రాజ్యంలో అయితే ఒక మంచి రాజు పాలిస్తూ ఉంటారో... ఆ రాజ్యం ఎప్పుడూ సుభిక్షంగా ఉంటుందనడానికి వైయస్ జగన్ పాలనలో ఉన్న మన రాష్ట్రమే ప్రత్యక్ష నిదర్శ నమని లేళ్ళ అప్పిరెడ్డి ఉదహరించారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా పరిపాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి సకాలంలో వానలు పడడమే కాక సమృద్ధిగా పంటలు పండి రాష్ట్రం మొత్తం సస్యశ్యామలంగా మారిందని వివరించారు. రైతు భరోసా కేంద్రాలతో రైతాంగానికి సేద్యంపై పూర్తి భరోసా నింపిన రైతు బాంధవుడు వైయస్ జగన్ అని పేర్కొన్నారు. రాతంశెట్టి సీతారామాంజ నేయులు (లాలుపురం) డీసీసీబీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించే నాటికి 2400 కోట్లుగా ఉన్న బ్యాంకు టర్నోవర్ ప్రస్తుతం ఆరున్నర వేల కోట్లకు చేరుకోవడం చాలా గొప్ప విషయమని లేళ్ళ అప్పిరెడ్డి అభినందించారు. కేవలం నాలుగున్నరేళ్ళ స్వల్ప కాలంలోనే వ్యవసాయానికి వెన్నుదన్నుగా మారి రైతు సేవలో ముందంజలో ఉండడానికి కృషి చేసిన ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, ఆయనకు సహకరించిన పాలకవర్గం, సిబ్బందిని ఆయన ప్రశంసించారు. ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా అన్నదాతలకు సంపూర్ణ సహకారం అందిస్తూ దినదిన ప్రవర్ధమానం చెందాలన్న ఆకాంక్షను లేళ్ళ అప్పిరెడ్డి వ్యక్తం చేశారు. బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు మాట్లాడుతూ, మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ సహకార రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకై అంచెలంచెలుగా సహకార బ్యాంకులను, సంఘాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే లాభాపేక్ష లేకుండా కేవలం రైతులకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జీడీసీసీ బ్యాంకు ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. అందులో భాగంగా అనేక సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టి మిగిలిన బ్యాంకులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పెరిగిన సేవలు, టర్నోవర్, సిబ్బంది అవసరాలకు అనుగుణంగా బ్యాంకులో మరో రెండు ఫ్లోర్లు అదనంగా నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ కృష్ణవేణి, పాలకవర్గం సభ్యులు నల్లపాటి రామయ్య, కోట హరిబాబు, పీటా వెంకటేశ్వర్లు, వట్టికొండ కోటేశ్వరమ్మ, గోవిందనాయక్, వలిశెల ఏడుకొండలు, శివ నవీన్, ఆప్కాబ్ అధికారి రమేష్, గుంటూరు జనరల్ మేనేజర్ మాధవి, బాపట్ల జనరల్ మేనేజర్ ఫణికుమార్, నరసరావుపేట జనరల్ మేనేజర్ అజయ్ కిషోర్, యూనియన్ రాష్ట్ర నేత బాలాజీ పాల్గొన్నారు.

# డా. పెమ్మసానిని కలిసిన పిడుగురాళ్ల మాధవి దంపతులు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా ఖరారైన పిడుగురాళ్ల మాధవి, రామచంద్రరావు దంపతులకు శుక్రవారం గుంటూరు పార్లమెంటు టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు. పెమ్మసానిని ఆయన నివాసంలో పిడుగురాళ్ల దంపతులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కొద్దిరోజుల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో జరగబోతున్న భారీ బహిరంగ సభ గురించి కొద్దిసేపు చర్చించుకున్నారు. అనంతరం పెమ్మసాని కి పిడుగురాళ్ల దంపతులు పుష్పగుచ్ఛం అందజేశారు.

# గోడ ప్రతులను ఆవిష్కరించిన శ్రీమాన్ దీవి శ్రీమాన్ స్వామి



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలుపేట మార్కెట్ యార్డ్ ప్రాంగణంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 16 నుంచి 20 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఆలయము వద్ద కమిటీ సభ్యులు మాట్లాడుతూ దీనిలో భాగంగా శ్రీ వెంకటేశ్వర పౌర మాత్మిక సుదర్శనయజ్ఞ హవనము జరుపుకున్నట్లు తెలిపారు. ఆలయ 0 వద్ద కమిటీ సభ్యులు యజ్ఞన రుత్వికులు స్వామి తో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రైలు పేటలో గత ఏడాది మార్చి మూడున స్వామి ప్రతిష్ట జరిగిందని తదుపరి బ్రహ్మోత్సవాలకు ముస్తాబుఅవుతుందన్నారు స్వామివారి ప్రథమ వార్షికోత్సవము ఆగమ శాస్త్రము పండితులు రుత్వికులు సమక్షంలో కార్యక్రమం జరుగునున్నట్లు తెలిపారు. 16 నుంచి 20 వరకు నాలుగు రోజులు పాటు స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవాలకు ప్రతి ఇంటి ఆడపడుచును ఆహ్వానించి స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు. ప్రతినెలా. శ్రవణా నక్షత్రం రోజున వెంకటేశ్వర స్వామి కళ్యాణము నిర్వహిస్తున్నామ న్నారు. చివరి 5వ రోజున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంగర సుధీర్ కోనేరు మల్లిబాబు, వంకదార ఫణికుమార్, గార్లపాటి కోటేశ్వరరావు, తోకల బాలాజీ నేలవల్లి సాంబశివ రావు, సుబ్బారావు ,రవి ,అర్చకులు మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను.వాలంటీర్ల ద్వారా అందించవద్దు - సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గ్రామ వార్డు సచివాలయాలకు చెందిన దాదాపు 3 లక్షల మంది వాలంటీర్లను పూర్తిగా ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ జారీ చేసిన ఆదేశాలను సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ గమనించిందని దీనిని స్వాగతిస్తుందని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి డా" నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ ద్వారా ఇది సాధ్యమైందన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు లబ్ధిదారుల సంక్షేమ పథకాలను వాలంటీర్ల ద్వారా అందించవద్దని ప్రత్యామ్నాయ పద్ధతులలో అందించాలన్నారు, ఇప్పటికీ కూడా సిటిజన్స్ ఫర్ డెమోక్రసీకి చేరిన సమాచారం ప్రకారం వాలంటీర్లు వారి శామీప్యత కారణంగా ఓటర్లను ప్రభావితం చేస్తూనే ఉన్నారని మరియు 171 ఐపిసి ప్రకారం చాప్టర్ 9 నేరాల కింద చర్య తీసుకో దగిన నేరాలు కొనసాగుతున్నాయని ఓటర్లకు పారితోషకాలు డబ్బులు చీరలు మొదలైన తాయిలాలను పంపిణీ చేస్తున్నారన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ప్రయోజనాలు వాలంటీర్ల ద్వారా జరగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు, పింఛన్లు ,బెనిఫిట్స్ ,రేషన్ పంపిణీలో వాలంటీర్లను కొనసాగించడం వల్ల చీఫ్ సెక్రటరీ ఇచ్చిన ఆదేశాలు అపహాస్యమవుతాయన్నారు. వాలంటీర్లు ఓటర్ల నుండి పూర్తిగా నిరోధించాలని మరియు తక్షణ ప్రభావంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అవసరమైన ప్రభావాన్ని చూపకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీఈఓ ఏపీ పై ఉందన్నారు. అటువంటి చర్య అవసరం, మరియు రిట్ పిటిషన్ 6419/2024లో గౌరవనీయులైన చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని హైకోర్టు చేసిన పరిశీలనను ఏపీ రాష్ట్రం తప్పనిసరిగా పాటించి అమలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన లక్ష్యాలను సాధించడానికి ఏపీ ఎన్నికల కమిషన్ కు ఉన్న విశేష అధికారాలను ఉపయోగించుకోవాలన్నారు, వాలంటీర్లు రాజకీయ నేతల ప్రచార కార్యక్రమంలో పాల్గొనిన ఒక పార్టీకి మేలు చేసే పనులు చేపట్టిన కఠినంగా శిక్షించాలని చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఈవీఎం, వివి ప్యాట్లపై అవగాహన కలిగి ఉండాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల్లో ఈవిఎంలు, వివి ప్యాట్ల వినియోగంపై సెక్టోరల్ అధికారులు సమగ్ర అవగాహన కల్గి ఉండాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఈవిఎంలు, వివి ప్యాట్ల వినియో గంపై కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ కె.రాజ్యలక్ష్మి, మాస్టర్ ట్రైనర్ల ద్వారా సెక్టోరల్ అధికారులకు డెమో ఈవిఎంలు, వివి ప్యాట్ లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవిఎంలు, వివి ప్యాట్లు పని చేసే విదానం పై సెక్టోరల్ అధికారులు సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. ఎన్నికల సరళిలో ఏ పోలింగ్ కేంద్రంలో సమస్య ఎదురైనా వెను వెంటనే సెక్టోరల్ అధికారులు పరిష్కారం చేసేలా ఈవిఎంల పనితీరు తెలుసుకోవాలన్నారు. ఈవిఎం, వివి ప్యాట్ కనెక్షన్, సీల్ అత్యంత ప్రదానమైన అంశాలన్నారు. మాస్టర్ ట్రైనీలు ఈవిఎంల పై ఏ సందేహం ఎదురైనా పరిష్కారం చేయడానికి సిద్దంగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనీలు ఈవిఎంలు, వివి ప్యాట్ ల పనితీరుపై వివరించి, సెక్టోరల్ అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

# వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక మారుతీ నగర్ మారుతీదేవాలయ 38వ వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భంగా నాలుగోవరోజు శుక్రవారం శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వా మి కళ్యాణం వైభవంగా జరిగింది. ఆంజనేయ స్వామి మూలవిరాట్‌కు, గాయత్రీ అమ్మవారికి విశేష అభిషేకా లు, అర్చనలు, అలంకరణ జరిగాయి. సువాసినులచే సామూహిక లలితాసహస్ర నామ, కుంకుమార్చన, శ్రీ మహావిద్య చండీ, సప్తసతి హోమాలు జరిగాయి. వేదపండితుల ఆధ్వర్యంలో 40మంది దంపతులచే ఉభయదేవేరీ సమేతుడైన సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి, ఉత్సవమూర్తులకు సామూహిక కళ్యాణం నిర్వహించారు. టి.టి.డి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో యస్. భారతీ గాత్రధారణలో హరికథా గానం జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ కమిటి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

## సెలవు రోజుల్లో నూ పనిచేయనున్న జిఎంసి క్యాష్ కౌంటర్లు



గుంటూరు, మేజర్ న్యూస్ : సెలవు రోజుల్లోను పనిచేయనున్నజిఎంసి క్యాష్ కౌంటర్లు.. .కమిషనర్ కీర్తి చేకూరి రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి కల్పించిన వడ్డీ రాయితీ గడువు మరో 15రోజులు మాత్రమే ఉన్నందున పన్ను చెల్లింపుదార్లకు వీలుగా సెలవు రోజుల్లోనూ క్యాష్ కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయని పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ప్రకటించిందని, నగర పజలు ఈ నెలాఖరులోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు పూర్తిగా చెల్లించి వడ్డీ రాయితిని పొందాలని తెలిపారు. ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ యధావిధిగా ఉంటుందన్నారు. పన్నుపై వడ్డీ రాయితీ పొందేందుకు 15 రోజులే గడువు ఉన్నందున సెలవు రోజుల్లో కూడా జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లోని క్యాష్ కౌంటర్లు యధావిదిగా పనిచేస్తాయన్నారు. కావున నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరిం చాలని కోరారు.

## నేడు, రేపు గాయత్రీ మహిళా సంగీత సన్మండలి వార్షికోత్సవాలు

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి 27వ వార్షికోత్సవాలు శని, ఆదివారాలలో నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి యం.వై. శేషురాణి తెలిపారు. శనివారం ప్రముఖ సంగీత విద్వాంసులు పారుపల్లి ఫల్గుణ్ సత్కారము, నైవేలి శ్రీరంజని సంతానం గోపాలం చే శాస్త్రీయ సంగీత కచేరి ఉంటాయన్నారు. ఆదివారం జరిగే సభలో అంబడిపూడి కామాక్షికి స్వర్ణపతక ప్రధానం, పలు రంగాలలో విశేష కృషి చేసిన స్థానిక కళాకారులకు సత్కారం ప్రత్యేక సంచిక ఆవిష్కరణ, కామాక్షిచే వయోలిన్ కచేరి ఉంటాయన్నారు.

## భాగవత సమారాధన



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శుక్రవారం తుమ్మల కళాపీఠం ఆధ్వర్యంలో భాగవత సమారాధన, ఏటుకూరి సాహిత్య సమీక్ష జరిగాచి. తొలుత ఆలయ సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, సంస్థ వారు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించారు. సభలో సాహితీవేత్తలు డాక్టర్ నారాయణం శేషుబాబు పోతన భాగవత సమారాధనపై, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి ఏటుకూరి సాహిత్య సమాలోచనపై ప్రసంగించారు. డాక్టర్ వెన్నిసెట్టి సింగారావు, పి. సుశీల, డాక్టర్ సూర్యదేవర రవికుమార్, ఏలూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొని తుమ్మల సీతారామమూర్తి గారి జీవితం, సాహిత్యం పై నిర్వహించిన పద్యపఠన పోటీలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు.

## మైనర్ బాలిక అదృశ్యం పై కేసు నమోదు

తాడికొండ, మేజర్ న్యూస్ : తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక అదృశ్యం అవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడికొండ గ్రామానికి చెందిన మైనర్ బాలిక బంధువుల ఇంట్లో కొంత నగదును తీసిందని తల్లిదండ్రులు మందలించడంతో ఆ నగదు తన స్నేహితుల దగ్గర ఉన్నవని చెప్పి తీసుకొస్తానని గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళింది. సాయంత్రం వరకు రాకపోవడంతో బంధువుల వద్దకు వెళ్ళిందేమోనని విచారించగా ఆచూకీ లభ్యం కాలేదు. తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని పోలీసులు తెలుపుతున్నారు.

# రాష్ట్రంలో పరిపాలన దిగజారింది



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో నిత్యావసర ధరలు ఆకాశంలో విహరిస్తున్నాయి, నిరుద్యోగం తాండవం చేస్తుందనీ తెదేపా నాయకులు గుంటూరు పార్లమెంట్ తెదేపా అభ్యర్థి డాక్టర్ పేమ్మ సాని చంద్రశేఖర్ విమర్శించారు. శుక్రవారం గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి మహిళా కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాకినేని పెద రత్తయ్య, పత్తిపాడు తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి రామాంజనేయులు, చందనాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయింది, కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోయిన పరిస్థితి నెలకొందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మహిళా మణుల ఓట్ల ప్రాధాన్యత ఎంతో మార్పును తీసుకువస్తుందని గుర్తు చేశారు... రాష్ట్రంలో ఆదాయం తగ్గుతుంది, సంక్షేమ పథకాలు పేరుతో అప్పులు చేసి మరీ పధకాలను పేరుతో దోచుకు తింటున్నారనీ విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ్మే మద్యంతో అనారోగ్యం పాలైపోయి కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుంది... ముఖ్యమంత్రి ఆటో డ్రైవర్ లకు 10వేల రూపాయల నగదుపథకాని అమలుచేస్తూ ఆటోలపై పన్నులు విధించి ఎలా వసూలు చేస్తున్నారో మహిళా మణుల నోటిద్వారా స్వచ్ఛందంగా చెప్పించి తెలియ చేశారు.. రాష్ట్రంలో రెండు ఇండ్రస్ట్రీలు మాత్రమే పనిచేస్తున్నాయి మొదటిది ఆటోలు బాగుచేసే షాప్ లు,ఎముకల వైద్య ఆసుపత్రులుమాత్రమే బ్రహ్మాండం గా పనిచేస్తున్నాయి... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఆసరా, చేయూత పథకం పేరుతో మహిళలను ఎలా మోసం చేశారో కూడా మహిళ ద్వారా చెప్పించి మరి తెలియచేశారు... ముఖ్యమంత్రి సేంట్ స్థలం పట్టా ఇచ్చి నివాసయోగ్యం కానీ స్థలాలు ఇచ్చి, ఎలాంటి మౌలిక వసతులు లేని స్థలాలు ఇచ్చి మహిళలను మోసం చేశారోవారి నోటి ద్వారానే నిజాలు పలికారు..... సెంటు స్థలం పట్టా పేరుతో స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే,వైసీపీ నేతలు కోట్లాది రూపాయల దోపిడీకి తెరలేపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లను90శాతం పూర్తిచేస్తే ఇంతవరకు లబ్ది దారులకు ఈ ముఖ్యమంత్రి అందించలేని పరిస్థితి నెలకొందని చెప్పారు... ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో పలువురు మహిళా నేతలు, తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధ్యత పెంచేవే పదవులు - ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పదవులు అలంకారప్రాయం కాదని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తేల్చి చెప్పారు. పదవులు మన బాధ్యతను మరింత పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు నూటికి నూరు శాతం నిజాయితీగా కృషి చేయడమే ప్రస్తుతం పదవులు పొందిన వారందరి ముందున్న తక్షణ కర్తవ్యమని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పూర్తి సమన్వయంతో సమిష్టిగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలు విభాగాలకు సంబంధించిన కమిటీలలో తాజాగా నియమితులైన పలువు రు నాయకులు శుక్రవారం బృందావన్ గార్డెన్స్ లోని క్యాం పు కార్యాలయంలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తమ నియా మకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పదవులు లభించిన ప్రతి ఒక్కరికీ స్వయంగా లేళ్ళ అప్పిరెడ్డి శాలువా కప్పి అభినంది ంచారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన విద్యార్థి, యువజన, మహిళా విభాగ నాయకులు, కార్యకర్తలతో క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే వారిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిం చడంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కులం, మతం, ప్రాం తం, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ అర్హతే ప్రామాణికంగా అందలమెక్కిస్తారని చెప్పారు. అందుకు తానే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. దీన్ని బట్టి పదవుల కల్పన విషయంలో తాను ఎప్పుడూ చెప్పినట్లు... "ఆలశ్యం అవుతుందేమో కానీ ఎవరికీ అన్యాయం మాత్రం జరగదు" అన్న మాటలు అక్షర సత్యాలన్నది ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన కోరారు. ప్రస్తుతం పదవులు పొందిన వారంతా రెట్టించిన ఉత్సాహంతో పని చేసి రానున్న ఎన్నికల్లో 175కు 175 స్థానాలు కైవసం చేసుకోవడంలో మరింత క్రియాశీలకంగా పని చేయాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, మహిళా విభాగం నాయకురాలు గనిక జాన్సీ, విజయమాధవి, ఎనుముల అరుణ, సత్యవతి, రత్నకుమారి, షకీల, రమణ, గంటా మరియమ్మ, జ్యోతి, లక్ష్మి, ప్రసన్న, శివపార్వతి, మాధవి, రెడ్డి కోటేశ్వరరావు, విద్యార్థి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ విఠల్, జిల్లా అధ్యక్షుడు వినోద్, విద్యార్థి నేతలు గంటి, రవి, బడే జగదీష్, అజయ్, సన్ని, కిరణ్, కరీంలాలా, మస్తాన్, కెనడీ తదితరులు ఉన్నారు.

# పేదల పెన్షన్ పక్కదారి.!

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందాలి. ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యం నినాదం. ఇందు కోసం ఆయన ఎన్నడూ లేని విధంగా పరిపాలనలో విప్లవాత్మక మార్పులను తీసుకు వచ్చారని, అంటారు. అందులో భాగంగానే వాలంటీర్లు, వార్డు/గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టామని ముఖ్యమంత్రి చెబుతుంటారు. అయితే కొందరి ఉద్యోగుల తీరు వలన ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు పడుతున్నట్లు తెలుస్తోంది. పేదలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను తమ స్వలాభానికి పలువురు వినియోగించుకుంటున్నారన్న విమర్శలు లేకపోలేదు. సేకరించిన వివరాల మేరకు...తాజాగా మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ఎనిమిదో సచివాలయ పరిధిలోని పెద్ద కోనేరు వద్ద నివాసం వుండే జి నాగేశ్వరరావు అనే వృద్ధుడికి ఈ ఏడాది జనవరి నెలలో వృద్ధాప్య పెన్షన్ మంజూరు అయింది. పెన్షన్ నగదు అందించేందుకు వెల్ఫేర్ సెక్రెటరీ ,లబ్ధిదారుడు నాగేశ్వరరావు ఇంటికి వెళ్లారు.వ్రేలి ముద్ర పడటం లేదని కారణం చెబుతూ, పెన్షన్ నగదును ఇవ్వకుండా ఆపివేశారు. ఫిబ్రవరి నెల నుంచి పెన్షన్ నగదు పంపిణీ ప్రారంభించారు. బ్యాంకు నుండి నాగేశ్వరరావు పేరిట పెన్షన్ నగదు డ్రా అయినట్లు రికార్డుల్లో నమోదయి ఉండటం గమనార్హం. మరి డ్రా అయిన పెన్షన్ నగదు ఎటు వెళ్లింది అన్నదే ప్రశ్నార్ధకంగా మారింది. వాస్తవానికి పెన్షన్ చేతికి అందించే సమయంలో 3 విధానాలను అనుసరించవచ్చు.ఆధార్ బయో మెట్రిక్ వ్రేలి ముద్రల ద్వారా అంద జేయవచ్చు.వ్రేలి ముద్రలు పడక పోతే ఐరిష్ కళ్ళ స్కానింగ్ చేసి ఇవ్వొచ్చు, అది కూడా పని చేయకపోతే ఆధార్ ఫేషియల్ అదెంటికేషన్ ద్వారా ఇవ్వొచ్చు... 20 సార్లు ఆయా విధానం ద్వారా ఫెయిల్ అయినప్పటికీ ఆర్ బీ ఐ ఎస్ అనే యాప్ ద్వారా ఫోటో తీసి ఇవ్వొచ్చు. అయినప్పటికీ సదరు ఉద్యోగి ఈ సదుపాయాలను ఎందుకు వినియోగించ లేదన్నది ప్రశ్నగా మారింది. పక్కదారి పట్టిన పెన్షన్ ఎవరి జేబుల్లోకి వెళ్ళింది అన్నది తేలాల్సి ఉంది. పెన్షన్ అందజేసే సమయంలో వాలంటీర్ తప్పనిసరిగా ఉండాలి. కానీ వాలంటీర్ ప్రమేయం లేకుండా నేరుగా పెన్షన్ ఇచ్చేందుకు వెళ్ళటం పైగా వేలి ముద్ర సాకు చూపి నిలిపివేయడం విమర్శలకు తావిస్తోంది. వేలి ముద్ర వేయించుకొని పడలేదని సాకు చెప్పారని ఆరోపణలు ఉన్నాయి. ఇదే సచివాలయ పరిధిలో ముగ్గురు మృతిచెందగా, ఒకరు వేరే ప్రాంతానికి వలస వెళ్లారు.వారికి సంబంధించిన పెన్షన్ నగదు మొత్తం 12,000 రూపాయలు డి ఆర్ డి ఏ కు పంపినట్లు తెలుస్తోంది. నిజంగా థంబ్ పడక పోవడం వలన నాగేశ్వరరావుకు చెందిన పెన్షన్ నిలిచిపోయి ఉంటే అతనికి చెందిన జనవరి నెల 3,000 రూపాయల. మిగులు సొమ్ము కూడా తిరిగి డిఆర్డిఏకు పంపాలి కదా అలా ఎందుకు పంపలేదు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చేనేత, చేయూత వంటి ప్రభుత్వ పథకాల అమలకు సంబంధించి నేరుగా లబ్ధిదారులకు వెళ్లి ఫోటోలు సేకరించాల్సిన సదరు ఉద్యోగి వారిని సచివాలయం వద్దకు పిలిపించుకొని మరి ఫోటోలు తీస్తున్నారని చెబుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేసే క్రమంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జనవరి నెల కు సంబంధించి పెన్షన్ ఎటు పోయింది అన్న దానిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

# వరికె పూడిసెల ప్రాజెక్ట్ ను పూర్తి చేసుకుని - మన పల్నాడుకి నీరు తెచ్చుకుందాం



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతలలో రేకుల మన్యంలో ఆంజనేయస్వామి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మిట్టగుడిపాడు రోడ్డులో జండా ఆవిష్కరణ చేశారు, రెంటచింతల మండల లో అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి , వైస్ ఎం.పి.పి గొంటు సుమంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నరసరావుపేట పార్లమెంట్ సమన్వయ కర్త లావు శ్రీ కృష్ణదేవ రాయలు మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు, పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ రోడ్లో గజమాలతో ఎంపీ అభ్యర్థి ,ఎమ్మెల్యే అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముందుగా స్వర్గీయ నంద మూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసారు అనంతరం ఎం.ఎల్.ఏ అభ్యర్థి బ్రహ్మా రెడ్డి మాట్లాడుతూ సైకో పాలనను ప్రజలు త్రిప్పికొట్టాలని సైకిల్ పాలన ను ఏర్పాటు చేసుకొని ప్రజలు సస్యశ్యామలం గా ఉండా లన్నారు నిధులు లేకుండా నే బటన్లు నొక్కే జగన్ కు ప్రజలు త్వరలోనే బుద్దిచెప్పాలని మాచర్ల లో పిన్నెల్లి బ్రదర్స్ చేస్తున్న అక్రమాలను,ఆగడాలను స్వస్తి చెప్పే రోజులు అతిత్వరలో నే ఉన్నాయన్నారు, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నన్ను ఆశీర్వ దించి గెలిపిస్తే పల్నాడు ప్రజల చిరకాల కోరిక వరిక పూడి సెల ప్రాజెక్టు ను పది నెలల్లో పూర్తి చేసి ప్రజలకి గిఫ్ట్ గా అందిస్తానన్నారు, అలాగే నియోజకవర్గంలో 100 పడకలు గల హాస్పిటల్ ను ఏర్పాటు చేస్తానన్నారు, మార్చి నెలలో లోనే ఇలా ఉంటే మే జూన్ నెలలో తాగునీటి సమస్య ఎలా ఉంటుందో నాకు అర్థమైంది అన్నారు, నా దగ్గరకు వచ్చిన కార్యకర్తలు అందరికీ 1200 అడుగులు బోర్లు వేసిన నేను లేని పరిస్థితి కృష్ణానది ఒడ్డునే ఉన్న తాగడానికి గుక్కెడు నీళ్లు లేకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు, నేను గెలిచిన తర్వాత మీకు మేలుచేసే మంచి కార్యక్రమాలు చేపడతానన్నారు, ఈ నెల17న చిలకలూరిపేట లో జరగ బోయే టీడీపి, బీజేపీ, జనసేన కూటమి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మండలంలో వైసీపీ పార్టీని వీడి సుమారు 100కుటుంబాలు జూలకంటి బ్రహ్మారెడ్డి ,లావు శ్రీకృష్ణదేవరాయలు సమక్షంలో టీడీపీ పార్టీ లోకి చేరారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొంటు ఆది రెడ్డి, దండే శివయ్య, రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారు నాయక్, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రామాంజనేయుల, మండల జనసేన అధ్యక్షుడు అంబటి నరసింహారావు, మండల బీజేపీ అధ్యక్షుడు సూరపరెడ్డి పుల్లారెడ్డి,టీడీపీ సీనియర్ నేత దండే శివయ్య,టౌన్ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు చీకటి వేళంగలక్ష్మి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వీరవల్లి పద్మ,వేముల మంగమ్మ, శారద,శాంతి, అనురాధ,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి రవి, పార్లమెంటు రైతు విభాగం అధ్యక్షులు చేర్రెడ్డి కృష్ణారెడ్డి, మర్రి రాజకుమార్, బోడపాటి రామకృష్ణ,బోయిన మల్లయ్య, దేగల జ్ఞానయ్య, షేక్ బుజ్జి,నారాయణపురం శ్రీనివాసరావు,ఆవుల కోటేశ్వరరావు (జనసేన) తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు,వీరమహిళలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని మంగళగిరి నా కల

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరిని నెం.1 గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న యువనేత నారా లోకేష్ నినాదంతో నియోజక వర్గంలో వలసల పరంపర కొనసాగుతోంది. మంగళగిరికి పట్టణం 16, 19, 20వ వార్డులకు చెందిన 75 కుటుంబాలు, ఆత్మకూరుకు చెందిన 25 కుటుంబాలు టిడిపిలో చేరారు. వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళగిరి పట్టణానికి చెందిన కొదమల సైమన్ ఆధ్వర్యంలో జొన్నాదుల శివశంకర్, సాయి ప్రసాద్, చిక్కా బాలసూర్య కుమార్, వాకా మాధవ్ ఆధ్వర్యంలో 70 కుటుంబాలు, బట్టు శివానందశాస్త్రి, చెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో దామర్ల శివశంకర్, వీరస్వామితో పాటు 25 కుటుంబాలు, ఆత్మకూరు నుండి పులివర్తి సుందరయ్య ఆధ్వర్యంలో వేమూరి మోహన్, కంభంపాటి చందు, కుపంటి ప్రేమ్ కుమార్, వేమూరి ప్రభుదాస్ తోపాటు 30 కుటుంబాలు శుక్రవారం లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ, రూరల్ ప్రధాన కార్యదర్శులు రియాజ్, మల్లవరపు వెంకట్, మంగ



ళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**ఓడినా ప్రజల్లోనే ఉండి సేవ చేస్తున్నా..**

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ,గత ఎన్నికల్లో నేను 18 రోజుల ముందు మంగళగిరి వచ్చాను. ఓడిపోయినా ప్రజల్లోనూ ఉంటూ సొంత నిధులు వెచ్చించి సేవ చేస్తున్నా. మంగళగిరిలో వరుసగా రెండుసార్లు వైసిపిని గెలిపించినా కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదు. నేను చిరువ్యాపారులకు నాలుగేళ్లుగా తోపుడు బండ్లు ఇస్తుంటే, వారు ఎన్నికల కోసం ఇప్పుడు ఇస్తున్నారు. పాదయాత్ర చేసే సమయంలో కూడా నా మనసు మంగళగిరిలోనే ఉంది. చంద్రబాబు జయహో బీసీ సభలో హామీ ఇవ్వగానే ఇప్పుడు యూ.1 జోన్ ఎత్తేశారు. ప్రభుత్వభూముల్లో ఇళ్లుకట్టుకున్న వారికి పట్టాలు ఇవ్వాల్సి ఉంది, రెండునెలల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ పట్టాలు ఇవ్వడమేగాక నియోజకవర్గంలో ఇల్లులేని పేదలకు 20వేల పక్కా ఇళ్లు నిర్మిస్తాం. రెండు సార్లు ప్రజలు ఆర్కేను గెలిపించారు,కానీ ఆయన ఇల్లు ఎక్కడుందో ఎవరికీ తెలియదు. నేను ఉండవల్లిలోనే ఉంటా, మా ఇంటి తలుపులు ఎప్పుడు తీసే ఉంటాయి. మన నాయకులు కూడా అందుబాటులో ఉంటారు. మంగళగిరిని రాష్ట్రం లోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే మాస్టర్ ప్లాన్ నావద్ద ఉంది. ఈ సారి నాకు అవకాశం ఇవ్వండి. మీ రుణం తీర్చుకుంటానని లోకేష్ పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగాయి. బులుగు బటన్ నొక్కి 10రూపాయలు ఎకౌంట్లలో వేసి ఎర్ర బటన్ తో వంద కొట్టేయడం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పేదలపై భారం పడకూడదన్న ఉద్దేశంతో ఏనాడు విద్యుత్ ఛార్జీలు పెంచలేదు, జగన్ అధికారంలోకి వచ్చాక 9సార్లు పెంచి రూ.50వేలకోట్లకు పైగా భారం మోపారని లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు ఏపీ సీఎం నష్టపరిహారం అందజేత



జగ్గయ్యపేట, మేజర్ న్యూస్: ముంపుగురైన తెలంగాణ రైతుల భూములకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నష్టపరిహారం అందించారని అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడిన ఉదయభాను వత్సవాయి మండలం పోలంపల్లి మునేరు డ్యామ్ వద్ద గత పది సంవత్సరాల నుండి అధిక వర్షాలు వచ్చినప్పుడు డ్యాం వెనుక ప్రాంతమైన తెలంగాణలోని పెద్ద మండవ కు చెందిన 51 మంది రైతుల 36 ఎకరాల భూమి కోతకు గురై తీవ్రంగా నష్టపోతున్నారని ఇటీవల పోలంపల్లి డ్యామ్ వద్ద అధిక వర్షాలు వల్ల దెబ్బతిన్న ప్రాంతాన్ని ఒక కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టగా తెలంగాణ రైతుల అడ్డుకున్నారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లానని వెంటనే స్పందించిన జగనన్న తెలంగాణ రైతులకు నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఖమ్మం జిల్లా కలెక్టర్ ఎకౌంటు ద్వారా అక్కడ రైతులకు 55 లక్షల రూపాయలు చెక్కును బ్యాంక్ లో వేశారని ఉదయభాను తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరఫున సామినేని కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి రజినిపై విమర్శలు తగదు




గుంటూరు,మేజర్ న్యూస్: గుంటూరు లక్ష్మీపురంలోని దళిత హక్కుల పోరాట సంఘం కార్యాలయంలో శుక్రవారం స్టాలిన్ బాబు మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషిచేస్తున్న రజనీ పై కాల్వ రవి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ దేవుడని విగ్రహాల కట్టి గొప్ప కీర్తి తెచ్చిన ఘనత విడుదల రజినికి ఉందని. నువ్వు మాట్లాడిన మాటలు కాదని వెనకుండి ఎవరో నిన్ను నడిపించారాని, వెంటనే ఆవిడపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా విడుదల రజనీని తాము గుంటూరు పశ్చిమములో గెలిపించుకొని తీరుతామని స్టాలిన్ స్పష్టం చేశారు. చిలకా డేవిడ్, లక్ష్మయ్య, రమకాంత్, నరేష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మసీదులో డా. పెమ్మసాని ప్రత్యేక పూజలు



గుంటూరు, మేజర్ న్యూస్ :' కొన్ని కోట్ల మందికి అబ్దుల్ కలాం ఆదర్శప్రాయులని టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని గుంటూరులోని స్థానిక పట్టాభిపురంలో గల అతీఖుర్ రెహమాన్ మసీదులో ముఫ్తీ ఇమామ్ మౌజాన్, ముస్లిం సోదరులతో కలిసి ఆయన శుక్రవారం రోజా విరమణ, నమాజ్, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మసీదుకు ఎదురుగా ఏర్పాటుచేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణను గుంటూరు వెస్ట్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి, నియోజకవర్గ ఇన్చార్జి కోవెలమూడి నాని, తాడికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ తో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం గారు ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టడంలో చంద్రబాబు గారి సహకారం కూడా ఉందని తెలిపారు.

# చంద్రబాబు నివాసానికి క్యూ కట్టిన నేతలు.. అధినేత భరోసా



గుంటూరు, మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన రెండు జాబితాల్లో చోటు దక్కని ఆశావహులు చంద్రబాబు నివాసానికి క్యూ కట్టారు. నేతలను పిలిచి మాట్లాడుతున్న ఆయన.. వారి రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇచ్చి బుజ్జగిస్తున్నారు. పెదకూరపాడు అభ్యర్థిగా భాష్యం ప్రవీణ్ను ప్రకటించారు. ఈ నేపథ్యంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ను జీవీ ఆంజనేయులు తీసుకొచ్చారు. శ్రీధర్ రాజకీయ భవిష్యత్తుకు చంద్రబాబు హామీ ఇచ్చారు. పార్టీ అధికారంలోకి రాగానే తగిన ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. పెదకూరపాడులో తెలుగుదేశం విజయానికి కలిసి పనిచేయాలని సూచించారు. ఎచ్చెర్ల ఇన్ఛార్జిగా ఉన్న కళా వెంకట్రావు పేరు రెండో జాబితాలో కూడా లేకపోవడంతో ఆయన వర్గీయుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఆయన కూడా అధినేతను కలిశారు. రెండు జాబితాల్లోనూ చోటు దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న పెనమలూరు ఇన్ఛార్జి బోడె ప్రసాద్ను బుజ్జగించారు. కాకినాడ మాజీ ఎమ్మెల్యే కొండబాబు.. చంద్రబాబు నివాసానికి వచ్చారు. కాకినాడ అర్బన్ టికెట్ ఇంకా ప్రకటించలేదు. ఈ స్థానం పొత్తుతో ముడిపడి ఉందని ప్రచారం జరుగుతోంది.

# రాజకీయ పునరావాస కేంద్రంగా ఏపీపీఎస్సీ : చంద్రబాబు నాయుడు విమర్శ




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సమర్థ ఛైర్మన్ లేకపోతే ఏపీపీఎస్సీ బోర్డు అంతా సర్వనాశనమవుతుందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఏపీపీఎస్సీ అక్రమాలపై ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. "ప్రతి ఒక్కరి ఆశ ప్రజాసేవ. ప్రజలకు సేవలందించాలని కొంత మంది గ్రూప్ పరీక్షలకు వస్తారు. మా హయాంలో నిజాయతీ గల వ్యక్తులను ఛైర్మన్‌గా నియమించాం. ఇప్పుడు రాజకీయ పునరావాస కేంద్రంగా ఏపీపీఎస్సీ మారిపోయింది. రాష్ట్ర యువతను దుర్మార్గంగా దగా చేసి వారి ఆశలు చంపేశారు. ఛైర్మన్‌గా నిక్కచ్చిగా వ్యవహరించిన ఉదయ్‌భాస్కర్‌ను మెడపట్టి బయటకు పంపారు. జగన్‌కు అనుకూలంగా వ్యవహరించిన గౌతమ్ సవాంగ్‌ను నియమించారు. 2018లో గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అవినీతి రాజ్యమేలింది. గౌతమ్ సవాంగ్ ఏపీపీఎస్సీ ఛైర్మన్ అయ్యాక దురాలోచనకు తెరలేపారు. వాల్యుయేషన్‌ను దాచిపెట్టి మళ్లీ రెండోసారి చేశారు. రెండో మూల్యాంకనం జరగలేదని కోర్టుకు చెప్పారు. జరిగిందనడానికి ఆధారాలు ఇస్తున్నాం. మాన్యువల్ వాల్యుయేషన్‌కు వచ్చిన వారి కోసం రూ.20 లక్షలు ఖర్చు పెట్టారు. ఆవాస రిసార్ట్‌కు ఈ మొత్తం చెల్లించినట్లు బిల్లులు ఉన్నాయి. స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతకు కర్నూలు నుంచి కానిస్టేబుళ్లను తీసుకొచ్చారు. క్షమించరాని నేరం చేసిన దుర్మార్గుల్ని ఏం చేసినా తప్పులేదు. నిరుద్యోగ యువత పట్ల క్రూర మృగాలకంటే ఘోరంగా వ్యవహరించారు. నిరుద్యోగులకు వెలుగులు పంచాల్సిన ఏపీపీఎస్సీ చీకట్లు నింపింది. ఫిబ్రవరి 2022లో గ్రూప్-1 ఫలితాలు విడుదల చేస్తామనలేదా? ఈమేరకు సొంత పత్రిక సాక్షిలో కూడా కథనాలు రాసింది నిజం కాదా? ఏపీపీఎస్సీ కార్యదర్శిగా వ్యవహరించిన సీతారామాంజనేయులు అక్రమాల్లో భాగస్వామి. మూల్యాంకనం ప్రక్రియలో బరితెగించి కోర్టును కూడా తప్పుదోవ పట్టించాలని చూశారు. తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు కావాల్సిన అభ్యర్థుల కోసం అక్రమాలకు పాల్పడ్డారు. అందుకు తగ్గట్టుగా ఛైర్మన్ స్థాయిలో గౌతమ్ సవాంగ్ సహకరించారు. ఇన్ని అక్రమాలకు తావిచ్చిన ఆయన ఐపీఎస్‌కు అనర్హుడు." అని చంద్రబాబు విమర్శించారు.

## వినియోగదారుల హక్కులను కాపాడాలి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వినియోగదారుల వ్యవహారాలు, ఆహార , పౌరసరఫరాల శాఖ, గుంటూరు జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని స్థానిక ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ పరిధిలోని కమ్యూనిటీ సైన్స్ కాలేజీలో నిర్వహించడం జరిగింది. కన్సుమర్స్ ఇంటర్నేషనల్ సంస్థ వారిచే ఎంపిక చేయబడి భారత ప్రభుత్వం వారిచే ధ్రువీకరించబడిన వినియోగదారులకోరకు న్యాయమైన బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు అనే అంశంపై వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇప్పుడిప్పుడే జనబాహుళ్యం లోకి వెళుతున్న కృత్రిమ మేధస్సు , అది వినియోగదారులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది? బాధ్యతగా ఉపయోగించని యెడల అది ఎంత విపత్కర పరిస్థితులకి దారి తీస్తుంది అనే విషయాన్ని వక్తలు విద్యార్థులకు వివరించారు. స్థానిక తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు వస్తుసేవల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, నాణ్యతా ప్రమాణాల నిర్ధారణ గురించి చక్కగా విశదీకరించారు. నేటి మాయా మార్కెట్ ప్రపంచంలో వినియోగదారులు ఏ విధంగా నష్టపోతున్నారు ? జరిగిన నష్టాన్ని ప్రశ్నించడం, పరిహారం పొందడం ఎలా అని అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఆలాగే, వినియోగదారుల రక్షణ చట్టం, 2019 ద్వారా కల్పించబడిన సౌలభ్యాలను దైనందిన జీవితానికి ఎలా అన్వయించుకోవాలో చెప్పడంతో పాటూ జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ఫలితాలను వివరిస్తూ, బూటకపు ప్రచారాలకు, ప్రకటనలకు ఆకర్షితులు కాకుండా కొనుగోలు సమయంలో తగు నిర్ణయం తీసుకోవాలనీ, ప్రభుత్వం వారిచే నిర్ధారించబడిన ప్రమాణాల మేరకు ISI మార్క్, BIS సర్టిఫికేషన్ ఉన్న వస్తువులనే కొనాలని, బంగారం కొనుగోలులో తప్పనిసరిగా హాల్ మార్క్ గమనించాలని సూచించారు. విద్యార్థుల అవగాహన కొరకు స్థానికి తూనికలు, కొలతల శాఖ మరియు ఔషధ నియంత్రణ శాఖ వారు ఏర్పాటు చేసిన UB స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో జిల్లా పౌరస రఫరాల శాఖ అధికారి శ్రీమతి. కోమలి పద్మ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీమతి. లక్ష్మి రిటైర్డ్ జిల్లా జడ్జి మరియు ప్రస్తుతం జిల్లా వినియోగ దారుల కమీషన్ మెంబెర్ శ్రీ.పున్నారెడ్డి, కమ్యూనిటీ సైన్స్ కాలేజీ అసిస్టెంట్ డీన్ ఎం.ఎస్ చైతన్య కుమారి, ప్రొఫెసర్ శ్రీమతి. వి.ప్రసూన, లీగల్ మెట్రాల జీ అధికారి శ్రీ. సునీల్ రాజు, స్థానిక జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ శ్రీ. చదలవాడ హరిబాబు, స్థానిక ఏఎస్.ఓ శ్రీమతి. పి.వాణి గారు మరియు స్టేప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన టీడీపీ నేతలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని శక్రవారం నాడు గుంటూరు 35 డివిజన్ లోని జూట్ మిల్ వద్ద గల మసీద్ లో గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, పార్లమెంట్ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, నగర టీడీపీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్, 35వ డివిజన్ కారొ ్పరేటర్ ఈరంటి వర ప్రసాద్ బాబులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్వమత మానవాళీ శ్రేయస్సు కోసం దువా చేయాలనీ కోవెలమూడి కోరారు. అనంతరం ముస్లిం సోదరు లతో కలిసి నమాజ్ నిర్వహించారు. అబ్దుల్ రహీం, అన్వర్, బాజీ, నజీర్,రుస్తుం బాబు, లాల్ వజీర్, సుభాని,నాగుర్, చిన్న మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

**అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహ ఆవిష్కరణ**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆదేశానుసారము జూట్ మిల్ మసీద్ ఎదురు 35వ డివిజన్ కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్ బాబు ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి, భారత రత్న స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి, పార్లమెంట్ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, నగర టీడీపీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని తాము ఆవిష్కరించటం పూర్వజన్మ సుకృతం అని, కలాం గారి ఆశయాలను కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

# గుంటూరులో పలువురు నేతలను కలిసిన తెదేపా అభ్యర్థి నసీర్











గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో పలువురు మైనారిటీ యువత శుక్రవారం తెదేపాలో చేరారు. నసీర్ ను గుంటూరు తూర్పు నియోజకవర్గం తెదేపా అభ్యర్థిగా ప్రకటించడంలో ఆయన నియోజకవర్గంలోని పలువురు తెదేపా నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. నాయకులను తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ గారినిమర్యాదపూర్వకంగా కలిశారు. దీంతోపాటు బీజేపీ సినీయర్ నాయకులు జూపూడి రంగరాజు ని కూడా కలిశారు. ఇక గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పేమ్మసాని చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటు నియోజకవర్గం లోని పలువురు తెలుగుదేశం నాయ కులు కలిసి తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించాలని నసీర్ కోరారు. గుంటూరు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు నేరెళ్ల సురేష్ తో పాటు పలువురు జనసేన నాయకులను కూడా కలిశారు.

# పక్కా రాష్ట్రాలు జగన్ ను చూసి వెక్కిరిస్తున్నాయి - డా. పెమ్మసాని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీ కంటే తక్కువ ధరకే తమ బంకుల్లో పెట్రోల్, డీజిల్ అందిస్తున్నామని చెబుతూ జగన్ ను పక్క రాష్ట్రాలు బోర్డులు పెట్టి మరీ వెక్కిరిస్తున్నాయి. అవినీతి, అరాచకం, దౌర్జన్యానికి ప్యాంటు షర్టు వేస్తే ఆ వ్యక్తి జగన్.' అని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. గుంటూరులోని బి.వి.ఆర్ కన్వెన్షన్ హాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ క్లస్టర్ - 2 మహిళా ఆత్మీయ సమావేశానికి పెమ్మసాని ముఖ్యఅతిథిగా శుక్రవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసిన జగన్ మద్య నిషేధం చేస్తానని అక్కాచెల్లెళ్లకు హామీ ఇచ్చారని, కానీ నేడు కల్తీ మద్యాన్ని ప్రభుత్వం ద్వారా విక్రయింపజేస్తూ, మద్యం అమ్మకాల్లో 70% వాటాలను జగన్ జేబులో వేసుకుంటున్నారని పెమ్మసాని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్కసారి అయినా కరెంటు చార్జీలు పెరిగాయా? అని ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన అడిగారు. జగన్ ప్రభుత్వంలో పేదలకు మిగిలింది నిరాశేనని, యువతకు గంజాయిని అలవాటు చేశారని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రజలకు సమసమాజ న్యాయం చేయగల సత్తా టిడిపికి మాత్రమే ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ జగన్ ను ఇంటికి పంపడానికి ఇంకా 30 రోజులు మాత్రమే వ్యవధి ఉందని అన్నారు. రాబోయేది అక్షరాలా మహిళ ప్రభుత్వం అని, టిడిపి వల్లే మహిళలు ఆర్థిక అభివృద్ధి పొందగలరని ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు. రాబోయే టీడీపీ ప్రభుత్వంలో మహిళలకు, ప్రజలకు ఆర్థిక సమానతలను అందించే విధంగా 'సూపర్ సిక్స్' హామీలతో టిడిపి ప్రజల ముందుకు వచ్చిందన్నారు. అనంతరం సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా మహిళలకు రామాంజనేయులు వివరించారు. అలాగే మాజీ మంత్రి డాక్టర్ మాకినేని పెదరత్తయ్య మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో ప్రకటితం అవుతుందని, వీలైనంత త్వరగా ప్రజలకు టిడిపి ఏమి చేయబోతుందో సవివరంగా తెలియజేయాలని నాయకులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ టిడిపి ఇన్చార్జ్ కోవెలమూడి రవీంద్రబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వందనాదేవి, 46వ డివిజన్ కార్పొరేటర్ నూకవరపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.